## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:271 | శనివారం 03-05-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు,

## అందుకే ఒకసారి ఆలోచించండి- ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ విజ్ఞప్తి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడాలని ముఖ్యమంత్రి రేవంత్ రిక్వెస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని, అందుకే సమ్మెపై ఒకసారి ఆలోచన చేయాలని కార్మికులను కోరారు రేవంత్ రెడ్డి. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని చెప్పారు. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉందని తేల్చి చెప్పారు. ”గత పదేళ్లలో ఎంతో విధ్వంసం జరిగింది. రాష్ట్రంలో గత పదేళ్లు ఆర్థిక దోపిడీ జరిగింది. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి. అణా పైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు. మీ కోసమే ఖర్చు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు. అందుకే ఒకసారి ఆలోచించండి.

కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది. సమ్మె పోటు రాష్ట్రానికి నష్టం చేస్తుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.






అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల

## ప్రధాని మోదీకి మనఃపూర్వక స్వాగతం..
## కేంద్రం సాయం మరువలేనిది: సీఎం చంద్రబాబు

పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి మనఃపూర్వకంగా స్వాగతం పలుకుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఏపీలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని.. సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

### ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం అమరావతి: పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.



# అమరావతి.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్




- అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు, ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్.
- 29 వేల మంది రైతులు 34 వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారు. ఇది దేశానికే కాదు, ప్రపంచానికే ఒక చరిత్ర.
- గత ఐదేళ్లలో అమరావతి నిర్మాణ పనులు ఆగిపోయాయి.
- ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతి చర్యకూ అండగా ఉంటామని మోదీకి ప్రతిజ్ఞ చేశారు.
- ప్రపంచవ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు.
- మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది.
- 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది.
- కులగణన చేయాలని మోదీ నిర్ణయం గొప్పది.
- 2024 ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు.
- ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరంగా ఉన్న సమయంలో, మోదీ సహకారంతో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాం.




మిగతాది 2లో

## దివిసీమ తుపానులా అమరావతిని వైకాపా తుడిచేసింది: పవన్



- అమరావతి రైతులు గత ఐదేళ్లుగా నలిగిపోయి, లాఠీ దెబ్బలు తిన్నారు.
- "మా కన్నీళ్లు తుడిచేదెవరు" అని రైతులు గతంలో అడిగినట్లు పవన్ గుర్తు చేసుకున్నారు.
- అమరావతి ఐదు కోట్ల మందికి సంబంధించిన హబ్.
- దేశమే తన కుటుంబంగా మోదీ భావిస్తున్నారు.
- అమరావతి పునఃప్రారంభానికి విచ్చేసిన మోదీకి పవన్ నమస్కరించారు.
- గత ప్రభుత్వం అమరావతిని దివిసీమ తుపానులా తుడిచేసింది.
- ధర్మయుద్ధంలో అమరావతి రైతులే విజయం సాధించారు.
- రాజధాని రైతుల పోరాటానికి పవన్ శిరస్సు వంచి నమస్కరించారు.
- అమరావతి రైతుల త్యాగాలను మరిచిపోలేమని, వారి త్యాగాలకు జవాబుదారీగా ఉంటామని పవన్ అన్నారు.

మిగతాది 2లో

## మన నమో మిస్సైల్‌తో పాక్ మరాష్

### వంద పాకిస్థాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు
### అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం




ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది.

2లో

# సంపాదకీయం

## అమరావతికి పునర్వైభవం



ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్‌ను నియంత్రించేందుకు తయారైన వ్యాక్సిన్లలో 33శాతం వాటా హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీదే. బయోటెక్ సంస్థను స్థాపించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో ఏర్పాటు చేసిన ఈ జీనోమ్ వ్యాలీలో 200కు పైగా ప్రధాన ఫార్మాస్యూటికల్ కంపెనీలు, 10వేల మందికి పైగా శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారు. ప్రపంచం మొత్తంలోని టీకాలలో మూడవ వంతు ఇక్కడి నుంచే వస్తున్నాయి. విశాలమైన రాజధాని ప్రాధాన్యత ఏమిటో హైదరాబాద్‌ను చూస్తే అర్థమవుతుంది. హైదరాబాద్ కేవలం తెలంగాణకే కాదు... దేశంలోనే నేడు పెద్ద నగరాలలో ఒకటి అయ్యింది. అదే అనుభవంతో ఆర్థిక, ప్రజా రాజధాని చెయ్యాలని ప్రభుత్వం అమరావతి నిర్మాణం తలపెట్టింది. విశాలమైన రోడ్లు, అండర్ గ్రౌండ్ పవర్ లైన్స్, నీటి వసతి, ఒక ఆహ్లాదకరమైన, ప్రపంచ స్థాయి నగరంగా రాజధాని ప్రణాళిక సిద్ధం చేసి, పనులు ప్రారంభంకానున్నాయి. వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిన అమరావతి బ్రాండ్‌ను పునరుద్ధరిస్తూ ప్రజలు గర్వంగా చెప్పుకునేలా, ప్రపంచ స్థాయి నగరంగా రాజధాని అమరావతి నిర్మాణం జరగబోతున్నది.

రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రావాలంటే ఇతర రాష్ట్రాలకు దీటుగా రాజధాని ఉండాలన్న ఉద్దేశంతో ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని చేపట్టారు. చంద్రబాబుపై నమ్మకంతో రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా 58 రోజుల్లో 34,281 ఎకరాల భూముల్ని స్వచ్ఛందంగా రాజధాని నిర్మాణం కోసం ఇచ్చారు. 2015 అక్టోబర్ 22న రాజధానికి ఉద్దండరాయునిపాలెంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేశారు. 2015లో పనులు ప్రారంభించి... హైకోర్టు, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నివాస భవనాలు, రహదారుల నిర్మాణాన్ని చేపట్టారు. అయితే జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షపూరితంగా వ్యవహరించి భూములిచ్చిన రైతులను అక్రమ కేసులతో వేధించి, అవమానించి, రాజధాని పనులు నిలిపివేశారు.

పాలకులు ఎవరైనా అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తూ ఇతర రాష్ట్రాలకు, ప్రాంతాలకు పోటీగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు. అందుకు విరుద్ధంగా జగన్‌రెడ్డి విధ్వంసానికి పాల్పడి, రాష్ట్రానికే తలమానికమైన ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. వైసీపీ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జగన్‌రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా శాంతియుతంగా, నిర్విరామంగా రైతులు, మహిళలు 1632 రోజుల పాటు అలుపెరుగని పోరాటం చేశారు.

పెట్టుబడులు, ఉపాధి కల్పన దిశగా అమరావతి పునర్నిర్మాణం చేయడంతో పాటు మిగిలిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారు. ప్రతి జిల్లాలోను పారిశ్రామిక అభివృద్ధి జరిగేందుకు బాటలు వేశారు. వినూత్న నగరంగా అమరావతిని నిర్మించేందుకు సింగపూర్ ప్రభుత్వం ఇచ్చిన మాస్టర్ ప్లాన్‌ను ప్రామాణికంగా తీసుకున్నారు. ప్రజలపై భారం పడకుండా సొంతంగా నిధులు సమకూర్చుకోగలిగిన ప్రాజెక్టుగా దీనిని రూపొందించారు.

అమరావతిని రాజధానిగా నిర్మిస్తే కృష్ణా, గుంటూరు జిల్లాలు మాత్రమే అభివృద్ధి చెందుతాయని వైసీపీ తన పెయిడ్ ఆర్టిస్టుల ద్వారా దుష్ప్రచారం చేయించడం సిగ్గుచేటు. అమరావతి నిర్మాణానికి ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిని దశలవారీగా అమ్ముతూ రాజధాని నిర్మాణానికి చేసిన అప్పులను వడ్డీలతో సహా చెల్లించవచ్చు. మిగిలిన డబ్బుని 175 నియోజకవర్గాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చు. రాజధానిలో నిర్మాణాలు అన్నీ పోగా, రూ.2లక్షల కోట్ల పైబడి విలువైన మిగులు భూములు అమరావతిలో ఉన్నాయి. పదేళ్ల తరువాత సైబరాబాద్ వద్ద పెరిగినట్లు ఇక్కడ భూములు విలువ ఎకరం రూ.50 కోట్లకు పైగా పెరుగుతుంది. అయితే, రాష్ట్ర నిధులన్నీ అమరావతికి ఖర్చు చేస్తున్నారంటూ ప్రాంతీయ చిచ్చు పెట్టే కుట్ర రాజకీయాలు చేస్తూ, అబద్ధాలు ప్రచారం చేస్తున్నది జగన్ ముఠా. అమరావతి పూర్తయితే పెట్టుబడులన్నీ ఏపీకి వస్తాయనే భయంతో వైసీపీ దుష్ప్రచారం చేస్తోంది. భూసమీకరణలో భూములు ఇచ్చిన వారిలో 32శాతం ఎస్సీలు, ఎస్టీలుబీ బీసీలు 14శాతం, రెడ్డి సామాజికవర్గం 20శాతంబీ కమ్మ సామాజికవర్గం 18శాతంబీ కాపు సామాజికవర్గం 9శాతంబీ ముస్లిం సామాజికవర్గం మూడు శాతం ఉన్నారు. ఇలాంటి చోట కులం రంగువేసే ప్రయత్నం జగన్ ముఠా చేస్తున్నది. జగన్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.2లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడంతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారు. మూడు రాజధానుల పేరుతో కుల చిచ్చు, ప్రాంతీయ చిచ్చు పెట్టి, తన కుంభకోణాల నుండి ప్రజల దృష్టి మళ్లించే కుట్ర చేశారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో అమరావతిని కుప్పకూల్చారు. ఎక్కడి పనులు అక్కడ ఆపేశారు. రాజధాని నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు తెచ్చిన మెటీరియల్‌ను కూడా తమ అనుచరులతో దోపిడీ చేయించారు. వాస్తవానికి అమరావతి ప్రాంతంలో దళితులు, బీసీలు ఎక్కువగా ఉన్నారు. దళిత రైతులపై అక్రమ కేసులు పెట్టడమే కాకుండా దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి, వారి చేతులకు బేడీలు వేసి జైళ్లకు తరలించి, హింసించారు.

అమరావతి వంటి రాజధాని వస్తే రాష్ట్రానికే పేరు, గుర్తింపు వస్తుంది. ఇదొక ఆర్థికశక్తిగా మారి రాష్ట్రాన్ని నడిపిస్తుంది. ఇది సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. సంపద సృష్టికి కేంద్రంగా అమరావతి ఉంటుంది. అమరావతి 2.0 పనులను నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి.

ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి 15 వేల కోట్ల రుణం మంజూరైంది. జర్మనీకి చెందిన డెవలప్‌మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు, హడ్కో నుంచి 15,400 కోట్లు రుణాలు రావడం హర్షణీయం. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన రాజధాని అమరావతి అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు మోదీ చేతుల మీదుగా మరోసారి కూటమి ప్రభుత్వం అమరావతి 2.0కు శ్రీకారం

# అమరావతి.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.

### మోదీజీ.. ఉగ్రవాదంపై పోరులో మీకు అండగా ఉంటాం

అమరావతి పునఃప్రారంభోత్సవ సభలో సీఎం మాట్లాడుతూ.. "ఇవాళ.. ఏపీ చరిత్రలో శాశ్వతంగా లిఖించదగిన రోజు. గతంలో మోదీయే అమరావతి పనులకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లు రాజధాని నిర్మాణ పనులు ఆగిపోయాయి. మళ్లీ మోదీ చేతుల మీదుగానే పునఃప్రారంభమవుతున్నాయి. గతంలో మోదీని ఎప్పుడు కలిసినా చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. ఇటీవల కలిసినప్పుడు చాలా గంభీరంగా ఉన్నారు. పహల్గాంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్న బాధలో ఆయన ఉన్నారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతి చర్యకూ అండగా ఉంటాం. మోదీకి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్నాం. మోదీజీ.. మేమంతా మీకు అండగా ఉన్నాం. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు.

### కులగణనపై మోదీ నిర్ణయం గొప్పది

"సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం" అని ప్రశంసించారు.

### వెంటిలేటర్ పైనుంచి బయటకు వచ్చాం..

"2024 ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం చేయాలో తెలియని పరిస్థితి. నేను నాలుగోసారి సీఎం.. కానీ, ఎటు చూసినా అగాథమే. అలాంటి సమయంలో వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్రం, వ్యక్తిగతంగా ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారు. ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నాం. వెంటిలేటర్ నుంచి బయటకు వచ్చాం.. ఇంకా కొన్నిరోజుల పాటు సహకారం వస్తే ఒక బలమైన ఆర్థిక వ్యవస్థగా ఏపీని రూపకల్పన చేస్తామని హామీ ఇస్తున్నా" అన్నారు.

### ఉద్యమకారులకు నా సెల్యూట్

అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారు. మీ పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైంది. ఇది మీ అందరి విజయం. బాధలు, అవమానాలు, లాఠీ దెబ్బలు తిన్నారు, జైళ్లకు వెళ్లారు. అయినా వెనకడుగు వేయలేదు.. హ్యాట్సాఫ్. ఇలాంటి ఉద్యమాన్ని నా చరిత్రలో ఎన్నడూ చూడలేదు. మళ్లీ చూస్తానని కూడా నమ్మకంలేదు. అలాంటి ఉద్యమం చేసిన ఉద్యమకారులందరికీ సెల్యూట్ చేస్తున్నా. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతో అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంది. పది నెలల్లో సవాళ్లను అధిగమించి కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించాం. ఐదు కోట్ల మంది ప్రజలు నా రాజధాని అమరావతి అని చెప్పుకొనేలా నిర్మిస్తాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.

## సురేష్ ప్రొడక్షన్స్‌కు సుప్రీంలో దక్కని ఊరట

ఈక్రమంలో గత ప్రభుత్వ నిర్ణయాన్ని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ప్రస్తుత ప్రభుత్వం షోకాజ్ నోటీసు ఇచ్చింది. దీన్ని సురేష్ ప్రొడక్షన్స్ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.
ఈక్రమంలో విచారణ జరిపిన జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం.. పిటిషన్‌లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం కుదరదని తేల్చి చెప్పింది. అవసరం అనుకుంటే... ప్రభుత్వ షోకాజ్ నోటీసుపై సంబంధిత కోర్టును ఆశ్రయించాలని పేర్కొంది. మరోవైపు పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని సురేష్ ప్రొడక్షన్స్ కోరగా.. ధర్మాసనం అనుమతించింది.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు,

మొదటిపేజీ తరువాయి

పదేళ్లు ఏమీ చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి. నమ్ముకున్న మీకు అండగా ఉంటా" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగిన సంగతి తెలిసిందే. తమ డిమాండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మెకు దిగాలను ఆర్టీసీ కార్మికులు నిర్ణయించుకున్నారు. మే 7 నుంచి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ తీర్మానించింది. సమ్మెకి సంబంధించిన పోస్టర్‌ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టీసీ సమ్మెకు జేఏసీ పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జేఏసీ డిమాండ్ చేసింది.

## దివిసీమ తుపానులా అమరావతిని వైకాపా తుడిచేసింది: పవన్

మొదటిపేజీ తరువాయి


అమరావతి: అమరావతి రైతులు గత ఐదేళ్లుగా నలిగిపోయి.. లాఠీ దెబ్బలు తిన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అమరావతి పునఃనిర్మాణం సభలో ఆయన ప్రసంగించారు. గతంలో రైతులను కలిసినప్పుడు 'మా కన్నీళ్లు తుడిచేదెవరు' అని అడిగినట్లు గుర్తు చేసుకున్నారు. అమరావతి ఐదు కోట్ల మందికి సంబంధించిన హబ్ అని అభివర్ణించారు. దేశమే తన కుటుంబంగా మోదీ భావిస్తున్నారని కొనియాడారు. అమరావతి పునఃప్రారంభానికి విచ్చేసిన ఆయనకు చేతులెత్తి నమస్కరిస్తున్నట్లు చెప్పారు. "దివిసీమ తుపానులా గత ప్రభుత్వం అమరావతిని తుడిచేసింది. ధర్మయుద్ధంలో అమరావతి రైతులే విజయం సాధించారు. రాజధాని రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి రైతుల త్యాగాలను మరిచిపోలేం. వారి త్యాగాలకు జవాబుదారీగా ఉంటాం. రాజధాని నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటాం. రైతులు భూములు ఇవ్వడం మాత్రమే కాదు.. రాష్ట్రానికి భవిష్యత్‌నిచ్చారు. అమరావతి ప్రపంచ స్థాయి సర్వశ్రేష్ఠ రాజధానిగా ఆవిర్భవిస్తుంది. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉండటం వల్ల శరవేగంగా అభివృద్ధి జరుగుతుంది. భవిష్యత్తులో మన విద్యార్థులు బెంగళూరు, హైదరాబాద్ వలస వెళ్లరు. అందరం కోరుకున్నట్లే చంద్రబాబు సీఎం అయ్యారు. ఆయన పాలనా దక్షతతో అమరావతిని అద్భుత రాజధానిగా తీర్చిదిద్దుతాం. అమరావతి రాష్ట్రానికే కాదు.. దేశానికే తలమానికంగా నిలుస్తుంది. అమరావతికి సహకరిస్తున్న మోదీకి ధన్యవాదాలు. భవానీ మాత మోదీని మరింత శక్తిమంతున్ని చేయాలి"అని పవన్ ఆకాంక్షించారు.

## మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

మొదటిపేజీ తరువాయి

ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థయిర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారు. గత ప్రభుత్వం దొంగకేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి అన్ స్టాపబుల్ అన్నారు.

## క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు




అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు తొలి అడుగు పడింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన కార్యక్రమంలో టెక్ దిగ్గజాలు ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో దేశంలోనే తొలి -టెక్‌పార్క్‌కు ఏపీ సర్కార్ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026 జనవరి 1న తొలి క్వాంటం వ్యాలీ టెక్‌పార్క్ ప్రారంభంకానుంది. క్వాంటం కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఐబీఎమ్, టీసీఎస్, ఎల్ అండ్ టీలతో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.
క్వాంటం పరిశోధన, ఆవిష్కరణలతో పాటు- ఏపీని ప్రపంచ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సర్కార్ ముందు సాగుతోంది. అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి, అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణం కానుంది. దేశంలోనే తొలిసారి ఐబీఎం అతిపెద్ద క్వాంటమ్ కంప్యూటర్ 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ కలిగిన 'క్వాంటం సిస్టం 2'ని అమరావతిలో నెలకొల్పనుంది.

## అమరావతి వేదికపై ఆసక్తికర సన్నివేశం



అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ వేడుక అమరావతిలో పెద్దెతున్న జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ హాజరయ్యారు. అమరావతిలో ఏర్పాటు చేసిన సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కి ప్రధాని మోడీల మధ్య ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఏర్పాటు చేసిన సభా వేదికపై ముఖ్య నేతలందరూ కూర్చొని ఉండగా..పవన్ ప్రసంగించారు. అనంతరం ప్రధాని మోడీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను దగ్గరకు పిలిచారు. దానితో ప్రధాని మోడీ ఎందుకు పిలిచారో తెలియని పవన్ కళ్యాణ్ హడావిడిగా ఆయన దెగ్గరికి వచ్చారు. ఆ తర్వాత ప్రధాని తన వద్ద ఉన్న చాక్లెట్ ను పవన్ కు ఇవ్వడంతో వేదికపై ఉన్న వారితో పాటు, సభ ప్రాంగణంలో ఉన్న వారి మధ్య నవ్వులు విరబూశాయి. మొదట మోడీ చాక్లెట్ ఇచ్చిన తర్వాత.. మొదట ప్రధాని, సీఎం చంద్రబాబు నవ్వారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ కూడా చేతిలో ఉన్న చాక్లెట్ ను చూసి వారితో కలిసి ఆయన కూడా నవ్వేశారు. ఆ తర్వాత మోడీకి రెండు చేతులతో నమస్కరించి నవ్వుతూ తన కుర్చీలో కూర్చున్నాడు పవన్ కళ్యాణ్. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

# పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

● **అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దేశ వ్యాప్త కులగణన పార్లమెంట్లో ఆమోదించిన శుభ సందర్భంగా పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో మదర్ తెరిసా విగ్రహం వద్ద ఘనంగా పాలాభిషేకం చేయడం జరిగింది...ఈ సందర్భంగా ఘణపురపు అంజయ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ సభలో ఏఐసిసి అగ్ర నాయకులు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీసీ కులగన చేయాలని చెప్పిన సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇన్స్టెంట్గా తీసుకొని బీసీ కులగనున ఏర్పాటు చేయడం



జరిగింది. ఈ కులగనున కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించాలని చెప్పిన వేల గత 11 సంవత్సరాల నుంచి బీసీ కులగనున చేయకుండా కాలాపన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ, ఏ సి సి అగ్ర నాయకులు పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగానే తలోగ్గిన కేంద్ర ప్రభుత్వం, వెంటనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే పార్లమెంట్ కు కుల ఘనన రిపోర్టు పమైందో దాన్ని వెంటనే ఆమోదించడం జరిగింది. అదే కాకుండా రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేయాలని తీర్మానం చేయడం జరిగింది. రాష్టంలో బీసీ,ప్రజలు సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, స్థానిక సంస్థలు రిజర్వేషన్ పెంచి విధంగా 42% స్థానిక సంస్థల విద్య ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కులగలను చేపట్టిన సందర్భంగా ఈ రాష్ట్రంలో ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేయడం జరిగింది. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ ప్రజలు విద్య, ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగంలో అవకాశాలు రావాలంటే అది కాంగ్రెస్ పార్టీతో సాధ్యమైతుందని మాట్లాడం జరిగింది...ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రామదాసు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు యాకుబ్, ఐ ఎన్ టి యు సి టౌన్ అధ్యక్షులు మాందాటి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ టౌను ప్రధాన కార్యదర్శి బండారు చిరంజీవి టౌన్ ఉపాధ్యక్షులు బట్టు దేవ్ సింగ్, మహిళా వింగ్ పట్టణ అధ్యక్షులు అనంతుల రాజమ్మ మహిళా కార్యదర్శి సరస్వతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సప్పిడి రంజిత్, వంకుడోత్ రాంజీ, బండి శ్రీహరి, 26 వార్డు ఎస్సీ సెల్ ఇరుగు వీరన్న,అధ్యక్షులు వంగూరు పరుశురాం, శివ శంకర్, కోళ్ల సత్యనారాయణ, సూరినేని కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ పిల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ , రపాక పద్మ 26వ వార్డు అధ్యక్షురాలు, 17వ వార్డు గండమల రాణి,ఎల్కా సుజాత, చంద్రపెల్లిరమ్య , నాగమణి, తదితరులు పాల్గొన్నారు..

# డిగ్రీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో విజ్ఞాన భారతి డిగ్రీ కళాశాల లో 2004-07 బ్యాచ్ కు చెందిన 35మంది విద్యార్థులు ఒకచోట కు చేరి ఎంతో ఉత్సాహం గా పాల్గొని తమ అనుభవాలను పంచుకొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ తక్కెళ్ళ పల్లి రవీందర్ రావు మహబూబాబాద్ విజ్ఞాన భారతి విద్యా సంస్థల అధినేత మాట్లాడుతూ మనకు తొలి అడుగు నేర్పింది అమ్మ అయితే తొలి విద్యా ను నేర్పింది గురువు అలాంటి కాలేజి లను మరవకుండా అందరు కలుసుకొని తమ అభిప్రాయాలు పంచుకోవడం అభినందనీయం..అనంతరం గురువులకు మెమోంటోలను అందజేయడం జరిగింది.కాలేజీ ప్రిన్సిపాల్ క్రిష్ణ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్ నరహరి శ్రీధర్ రెడ్డి, పద్మావతి స్వామి సార్లు పాల్గొన్నారు.
అనంతరం పూర్వవిద్యార్థుల అధ్యక్షులు : మధు యాదవ్, ప్రవీణ్ రావు, మహేందర్ రెడ్డి, శేఖర్, శ్రీకాంత్ గౌడ్, సురేష్, రజిత గౌడ్, ప్రియాంక రెడ్డి, సరిత గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## శ్రీనగర్ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో హుజూర్నగర్ జిల్లా స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ అట్లూరి హరిబాబు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అడ్వకేట్ రవికుమార్ వారిచే గొప్ప ప్రారంభం





**జనసముద్రం న్యూస్ మే 3 హుజూర్నగర్ నియోజకవర్గం అలవాల రవి**

హుజూర్నగర్ పట్టణంలో శ్రీనగర్ కాలనీ ఫ్రెండ్స్ యూత్ హుజూర్నగర్ వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు స్థలం హై స్కూల్ దగ్గర శ్రీనగర్ కాలనీ ప్రారంభకులు 19 వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి అట్లూరి మంజుల శ్రీ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ హుజూర్నగర్ శ్రీనివాసుల రవి కుమార్ సీనియర్ అడ్వకేట్ బహుమతుల వివరాలు ప్రథమ బహుమతి 15,116లు ద్వితీయ బహుమతి 12,116 తృతీయ బహుమతి పదివేల,116 చతుర్ధ బహుమతి 8,116 ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మంజుల గారు రవికుమార్ చిన్నగాని బాలకృష్ణ గౌడ్ నక్క బాలకృష్ణ గౌడ్ చామకూరి అంజి గౌడ్ లైట్ మోటార్ అసోసియేషన్ అధ్యక్షులు

# పహల్గావ్ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి అర్పించిన టీఎస్ సీపీఎస్ ఈ యు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ ఆదేశాల మేరకు మహబూబాబాద్ కోర్టు సెంటర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట పాకిస్తాన్ ఉగ్రముకల దాడికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె.ముబీన్ అహ్మద్, ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులు కొవ్వతుల తో నివాళులర్పించిన రాష్ట్ర కార్యదర్శి షేక్ ముబీన్ అహ్మద్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రముకలు చేసిన దాడికి నిరసనగా భారతీయులందరూ ఇటువంటి దాడులకు పాల్పడేటువంటి పాకిస్తాన్ కు ఉగ్రవాదులను బుద్ధి చెప్పడం మట్టు పెట్టడం క్షణం పట్టదని తెర వెనుక ఉండి చేస్తున్నటువంటి ఈ దాడులు చేసేవారిని కేంద్ర ప్రభుత్వం వెంటనే వారిపై చర్యలు తీసుకొని కంటికి కొనుకు లేకుండా శ్రమించే ఆర్మీ సైన్యం కు వెన్నంటు ఉండి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని మరియు ఈ దాడిలో చనిపోయినటువంటి అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు సరిహద్దుల్లో పనిచేసే సైన్యం అన్ని రంగాల వారికి పాత పెన్షన్ విధానము వెంటనే అమలుపరిచి కేంద్ర ప్రభుత్వం భారత సైన్యాన్ని



ఆదుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని మరియు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు మహబూబాబాద్ జిల్లా సిపిఎస్ ప్రధాన కార్యదర్శి గోపు లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఇటువంటి వారికి తగిన గుణపాఠం చెప్పడానికి మా వంతు సహకారము మరియు మేము కూడా దీనికి సైన్యంల తయారై వారిని మట్టు పెట్టడానికి ఎప్పటికైనా సిద్ధంగా ఉంటామని ప్రతి భారతదేశ పౌరుడు దేశానికి యూనిఫామ్ లేని సిపాయిలని కొనియాడినారు ఈ కార్యక్రమంలో సిపిఎస్ మహబూబాబాద్ మండల అధ్యక్షుడు వీరన్న, బయ్యార మండల అధ్యక్షుడు రవీందర్ మున్సిపల్ జేఏసీ నాయకులు సింగ రమేష్ సుధాకర్ భరత రమేష్ తదితరులు పాల్గొని చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచినారు

# కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిళి వెంకట్రాం నరసింహారెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలి..




● **ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళ కాంగ్రెస్ నాయకురాళ్లు..**

**ఎల్కతుర్తి మే 2/ జన సముద్రం న్యూస్**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శివాలయంలో పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డికి డిసిసి పదవి ఇవ్వాలని కోరుతూ మహిళ కాంగ్రెస్ నాయకురాలు గౌడిశాల సంధ్య ఆధ్వర్యంలో మహిళ కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు జరిపి శివునికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అయిన పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశారని, మంచి మనసున్న నాయకుడు, నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తీర్చడంలో ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటారని అన్నారు. కావున పార్టీ తగిన గుర్తింపుని ఇచ్చి డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడిశాల సంధ్య, గౌడిశాల భారతి, గౌడిశాల వజ్రమ్మ, పాలకుర్తి రాజేశ్వరి, చందుపట్ల రుక్మిణి, అపర్ణ, విజయ, లక్ష్మి, పావని, రజిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి టా ప్ర ఆధ్వర్యంలో ఘన సన్మానం

**జనసముద్రం న్యూస్ (హుజూరాబాద్బీ కరీంనగర్ ప్రతినిధి విలేఖరి మట్టిల సంపత్ మే 2 ) :**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు హుజూరాబాద్ పట్టణం సైదాపూర్ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో ఇటీవల పదవి విరమణ పొందిన పెద్ద పేట రమేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావుపల్లి గారిని ఘనంగా సన్మానించనైనది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా భావి భారత పౌరుల విద్యాభివృద్ధి కొరకు ఉపాధ్యాయునిగా ఉత్తమ సేవలందించిన రమేష్ గారిని ఈ సందర్భంగా అభినందించినారు పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ విశ్రాంతి తీసుకుని హాయిగా తమ జీవితాన్ని గడపవలసినటువంటి తరుణంలో పెండింగ్ డీఏ ల కొరకు పిఆర్సి కొరకు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయడము ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనం అన్నారు మార్చ్ 2024 నుండి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ అందరికి వెంటనే



పెన్షనరీ బెనిఫిట్స్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టా ప్ర డిమాండ్ చేస్తుందన్నారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోంగోని వెంకటయ్య రావి కంటి రామకృష్ణయ్య హుజరాబాద్ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శనిగరం నరేందర్ చీకట్ల సమ్మయ్య కోశాధికారి మండల వీరస్వామి నాయకులు తాటిపాముల కనకయ్య గూడూరి స్వామి రెడ్డి తౌటం శ్రీహరి దొంత హరికిషన్ తిరునహరి సనత్ కుమార్ చొల్లేటి మల్లారెడ్డి ముక్కెర మొగిలి గాజర్ల బుచ్చి రాజం గౌరీశెట్టి సాంబయ్య గాజర్ల గంగయ్య తాళ్లపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## క్లాస్మేట్ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన మిత్ర బృందం



● **పట్టు వస్త్రాలు బహుకరించిన సమ్మిగౌడ్..**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన తోటి క్లాస్మెట్ పెందోట నాగమణి-శ్రీనివాస్ ల కుమార్తె యశశ్విక వివాహం పెళ్లి కుమారుడు మణికంఠా చారి తో శుక్రవారం తొర్రూరు మండలం నాంచారి మాదూరు లోని నవోదయ హై స్కూల్ ఎదురుగా ఉన్న రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో వివాహం జరగగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండేట్లు ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతన దంపతులతో పాటు వారి కుటుంబానికి నూతన పట్టు వస్త్రాలు బహుకరించారు..ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన మిత్రులు సమ్మి గౌడ్ తో పాటు గిరిక సురేష్,కన్నయ్య, సాయి,నాగరాజు సుమలత,మంజుల తదితరులు ఉన్నారు..

# పిచ్చికుక్క సైరవిహారం



● **15 మంది కి గాయాలు**

**జనసముద్రం వెంకటాపురం మే 2:**

ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం పట్టణ కేంద్రం అప్పాల వారి వీధిలో శుక్రవారం ఉదయం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి అదే వీధిలో నడిచి వెళుతున్న 15 మందిని కరిచింది. దీంతో ప్రజలు కర్రలు పట్టుకొని కుక్కను తరిమి కొడుతూ హతమార్చారు. పిచ్చికుక్క దాడిలో గాయపడిన వారిని వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే ప్రాథమిక చికిత్స అనంతరం ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. వెంకటాపురం లో ఏ వీధిలో చూసినా వందలు, వేల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఎదురుపడిన వారిని కరుస్తున్నాయి. మెతకు వెళ్ళిన పశువులను, దూడలను కుక్కల గుంపులు చంపి వేస్తున్నాయి. ఊర కుక్కల బారి నుండి తమను కాపాడాలని ప్రజలు గ్రామపంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తుమ్మనపల్లి గ్రామంలో మొట్టమొదటి దళిత ఎంబీబీఎస్ డాక్టర్ పట్టపొందిన మిడదొడ్డి అరుణ్ కుమార్,,,ఏ

**జనసముద్రం న్యూస్ :(కరీంనగర్ ప్రతినిధి మట్టెల సంపత్)**

హుజూరాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామ ముద్దు బిడ్డ మొట్టమొదటి ఎంబీబీఎస్ డాక్టర్ పట్ట భద్రుడు నిరూపేద కుటుంబానికి చెందిన మిడిదొడ్డి లింగయ్య పుష్ప గార్ల రెండవ కుమారుడు మిడిదొడ్డి డాక్టర్ అరుణ్ కుమార్ ఎంబీబీఎస్ డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా తుమ్మనపల్లి అంబేద్కర్ యూత్ వారు ఘణంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మిడిదొడ్డి రమేష్ అంబేద్కర్ యూత్ గౌరవ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు అంబేద్కర్ సంఘం నాయకులు మిడిదొడ్డి సురేష్ (మిల్క్) మిడిదొడ్డి విజయ్ మిడిదొడ్డి శ్రీనివాస్ రొంటాల సృజన్ కుమార్ మిడిదొడ్డి మహేందర్ మిడిదొడ్డి రాజేష్



మిడిదొడ్డి రాజు సుధాకర్ ఆరపెల్లి పవన్ మిడిదొడ్డి కొమురయ్య సురేష్ అరుణ్ శంకర్ తదితరులు పాల్గొన్నడం జరిగింది

# అక్రమ కట్టడాలపై కమిషనర్ ఉక్కుపాదం

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.02)**



జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ సర్వే నెంబర్ 18,19 లో గల పార్క్ స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయం తెలుసుకున్న కమిషనర్ వీర రెడ్డి శుక్రవారం ఉదయం మున్సిపల్ సిబ్బందిని పంపి కూల్చడం జరిగింది.

# మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

● కరపత్ర ఆవిష్కరణలో సిఐటియు పిలుపు

**మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహాబూబబాద్ జిల్లా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ లు కోరారు . శుక్రవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాల్లో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను దూకుడుగా ముందుకు తీసుకుపోతుందని అలాగే కార్మిక



వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్లను ఏర్పాటు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేయడం కోసం ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. మోడీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కోత విధించి సామాన్యులపై భారాలు మోపుతుందని, కార్పొరేట్ గుత్తా సంస్థలకు, పెట్టుబడిదారులకు వేల కోట్ల రూపాయలు రాయితీలు అందజేస్తూ పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని మరింత దారిద్రం వైపు తీసుకుని వెళుతుందని వారు తెలిపారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక విధానాల వలన ఇవి మరింత తీవ్రతరం అవుతున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం కోసం కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు అన్నీ కలిసి ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నాయని. ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సంఘటిత, అసంఘటిత పేదలు సవాల్ విసరాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సమ్మె జయప్రదం కోసం సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణగంటి రాజన్న, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, సిఐటియు పట్టణ కన్వీనర్ కుంట్ల నాగన్న, చీపిరి యాకయ్య, గౌని వెంకన్న,వరిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



● ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.02)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతన కమిటీని ఎన్నుకోబడిన తరుణంలో చైర్మన్ గా చింతపంటి సత్తయ్య యాదవ్ మరియు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్,పోచారం మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భవిష్యత్తు సమగ్రంగా నడవాలి




● టిపిసిసి ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ జిల్లా రాహుల్ గాంధీ చూపిన సామాజిక దారిలో,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఇంటి కథను విని, సామాజిక న్యాయమే ధ్యేయంగా, అణగారిన వారికి అవకాశం ఇవ్వాలని, ఒక్కొక్కరి గొంతు ఈ లెక్కలో చేర్చాలని, కుల గణన ద్వారా సమానత్వం పెంచాలి అనే దృఢ సంకల్పంతో.. దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా..యావత్ బీసీ సామాజిక వర్గానికే వన్నె తెచ్చే విధంగా,తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కులగణన విధానం చేపట్టిన తీరును..ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి డిపార్ట్మెంట్ నూతన చైర్మన్ డాక్టర్ అనిల్ జైహింద్ ఆధ్వర్యంలో కార్యనిర్వాహక సమావేశంలో,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ తరపున హాజరై వివరించడం జరిగింది.నా కర్తవ్యాన్ని నిర్వహించడంతో పాటు ఒక బీసీ బిడ్డగా ఈ అవకాశం గర్వకారణం.

## నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

● ఎల్కతుర్తి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ గారికి చిత్ర పటానికి పాలాభిషేకం...

● కేంద్ర ప్రభుత్వం చేసే జనగణన కులగణన హర్షనీయం..

● ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బొమ్మగాని సతీష్ ఓబీసీ మోర్చా సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు విచ్చేశారు

**ఎల్కతుర్తి జనసముద్రం మే 02**

ప్రియతమా నాయకుడు మన దేశ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశములో జనాభా లెక్కలు తేల్చడంతో పాటు కులగణన కూడా చేపట్టాలని నిర్ణయం తీసుకుంది...ఈ నిర్ణయం పై దేశములోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్ని కులాలకు సంక్షేమ అభివృద్ధి జరుగుతుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు...2011 పూర్తి స్థాయి జనభా లెక్కింపు జరిగింది దాని తరువాతా 2021 లో జరగాల్సిన జనాభా లెక్కలు %ఎశీజఱఎవ% కారణంగా వాయిదా పడటముతో జనాభా లెక్కలు తేల్చడం ఆలస్యమైంది...కులగణనా 1931 బ్రిటిష్ పాలనలో జరిగింది ఇప్పటి వరకు మళ్ళీ కులగణన ప్రస్తావన లేదు 60 ఏళ్ళు పాలించినా కాంగ్రెస్ పాలకులు



ఎందుకు కులగణనా చేయలేదు ఇవల మేము కులగణనా చేసిన చెప్పుకునే రేవంత్ రెడ్డి సర్కారు చేసిన కులగణన ఎందుకు బహిర్గతం చెయ్యట్లేదని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాం.తెలంగాణా రాష్ట్రంలో కేవలం బీసీలు 52% జనాభా కలిగి ఉన్న...ఇక్కడి ప్రభుత్వం 42% రిజర్వేషన్ పెట్టీ అందులో ముస్లిం కులాలను కలపడం వల్ల తెలంగాణలోని %దీజ% లు నేరుగా నష్టపోతున్నారు.. కొన్ని రాష్ట్రాల్లో వారి సొంత ప్రయోజనాలకోసం ఇష్టానుసారంగా కులగణన చేపట్టారు..కేంద్ర ప్రభుత్వం జనగణన తో పాటు కులగణనా నిర్వహించి అన్నికులలకు.సామాజిక న్యాయం చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు: కంచర్ల శంకరయ్య, ముష్క వెంకటేష్ ,ఆడపు శ్రీ వర్ధన్ చిదురాల వెంకటేష్,పెరుగు మధు.అల్లి కుమార్ , చదరం రాకేష్ ,కోడెం రమేష్.అంబిరి శ్రీనివాస్, సుకనే సుధాకర్, తిప్ప రాజకుమార్ .పల్లవేన విజయ్ , సూర్యనారాయణ , ముప్పు రమేష్, శుభవర్ధన్,దాసరి తేజ,మంతుర్తి తిరుపతి తాజా మాజీ సర్పంచ్: కోమ్మిడి నిరంజన్ రెడ్డి శ్యామల సురేష్ రెడ్డి లు పాల్గొన్నారు

## దివ్య క్షేత్రంభద్రాద్రిలో ఆది శంకర జయంతి వేడుకలు.




**జన సముద్రం న్యూస్ మే 2 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

వైశాఖ శుద్ధ పంచమి జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారి జయంతి వేడుకలు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రామానుజ జయంతి కూడా కలసి రావడంతో ఉభయ స్వామి వార్ల జయంతులను సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల. రవికుమార్ శర్మ ప్రసంగిస్తూ ఆది శంకర, రామానుజ స్వామివారలు భారత సమాజానికి అనేక సేవలు అందించారని తెలియజేస్తూ ఉభయ స్వామి వార్లకు నమస్సుమాంజలులు అర్పించారు, ఈ కార్యక్రమంలో స్థానిక పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ శర్మ, పురోహిత ప్రముఖులు ఎం.వి శ్రీనివాస్, ఇంగువ. రామకృష్ణ శాస్త్రి, కలకోట శ్రీనివాసాచార్యులు, ఆర్వి శ్రీనివాస్ శర్మ, ఎస్. రాజేశ్వర శర్మ, ఆర్. కళ్యాణ్ రామ్ శర్మ, ఆరవెల్లి. జగన్నాథా చార్యులు, శలాక. లక్ష్మీనరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పోరిక సాయి శంకర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2**

మహబూబాబాద్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు పోరిక సాయి శంకర్ నాయక్ పరామర్శించిన వారిలో... వావిలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ సుందర్ భార్య బ్లడ్ క్లాట్ తో పదపడ్తుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు...కంబాలపల్లి గ్రామానికి చెందిన మహబూబాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు...జామండ్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల నవీన్ నానమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకుని,ఆర్థిక సహాయం చేసి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు...వాటికంటే ముందు మాజీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్సారి ఇంట్లో తేనేటి విందుకు హాజరయ్యారు.వారితో పాటు మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గుగూలోత్ వంశీ నాయక్,బయ్యారం పిఎసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,మాలోత్ అరుణ్ నాయక్, భరత్, సిద్ధూ, విక్రమ్, హస్సేన్, ఫరూక్, ఇంతియాజ్, ఫహద్, బాబీ తదితరులు ఉన్నారు...

## నరెంద్రమోది కి పాలాభిషేకం చేస్తున బిజెపి శ్రేణులు

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్:**



ఆమనగల్లు మున్సిపాలిటీ అటల్ బిహారీ వాజ్పేయి చౌరస్తాలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. మాట్లాడుతూ దేశంలో జనగణన తోపాటు కులగణన చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయం.. ఇంతటి నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ యావద్దేశం కృతజ్ఞతలు తెలియజేయాల్సిందిగా అలాగే ఈ సందర్భంగా దేశంలో ఉన్న ఓబీసీలకు జనగణన మరియు కులగనన చేయడం వలన ఓబీసీలు చాలా లబ్ధి పొందుతారు.. అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్ణయించే ప్రణాళికలలో మరింత ఖచ్చితమైన వివరాలతో అందించదానికి వీలుగా ఉంటుంది.. ఉద్యోగ నియామకాలు మరియు బడ్జెట్ వనరుల పంపిణీ లో మరింత ఖచ్చితత్వం తో కూడుకున్న ప్రగతి సాధ్యం అవుతుంది..అలాగే జనాభా లెక్కల ప్రకారం ఎవరికి ఎంత వాట రావాలో అంత వాటా దక్కుతుంది..స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు. అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ ,ఎస్సీ, ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలికన్నీరు కారుస్తున్నారు ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు.బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ఈ దేశ ప్రధానమంత్రిని చేసింది. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు. 60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు. 2014 లో ఒక దళిత బిడ్డను 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది. మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుంది. ఇది హర్షణీయం. ఓబీసీలకు గొప్ప గుర్తింపు. రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.మోదీ. మంత్రులకు కృతజ్ఞతలు. బిజెపి ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని ఇది నిరూపించింది.దేశ జనగణన కులగననకు నరేంద్ర మోడీ సహకరించినందుకు గాను ప్రతి మండల కేంద్రంలో జిల్లా కేంద్రంలో నరేంద్ర మోడీ. పాలాభిషేకం పుష్పాభిషేకం చేయాల్సిందిగా భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలను జిల్లా పార్టీ కోరుతుంది..ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో కుల సంఘాల నాయకులు, ఓబీసీ సంఘాల నాయకులు, ఒబిసి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, ఆమనగల్లు ముపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి,ఆమనగల్లు మున్సిపాలిటీ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ రాంపాల్ నాయక్,దుర్గయ్య మాజీ కౌన్సిలర్స్ చెన్నకేశవులు, శ్రీశైలం యాదవ్, ఝాన్సీ శేఖర్, మేడిశెట్టి శ్రీధర్,నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ నంబర్ చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం పార్లమెంట్ కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఆమనగల్లు బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు శ్రీనివాస్, ఓబీసీ మోర్చా విష్ణు చారి, వరికుప్పల శీను, గోరటి గిరి, మహేష్, నరేందర్ రాథోడ్, బాలు నాయక్ మల్లయ్య,కేశవులు,సాయిబాబా, శ్రీనివాస్ చారి,బుచ్చయ్య,యాదయ్య,ఆనందు, ముక్తాల వెంకటయ్య, ఎర్రోలు రాజు, అమర్ సింగ్,తౌరియా, వెంకటేష్, పెద్దయ్య, తల్లోజు శ్రీను బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాద శంకర్ గౌడ్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.02)**

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు.మాద శంకర్ గౌడ్ అత్యవసర చికిత్స నిమిత్తం పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం మల్లాపూర్ లోని తన నివాసంలో ఉంటున్న మాద శంకర్ గౌడ్ ను మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ జెడ్పీటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్,మల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నెల్లుట్ల శ్రీనివాస్ గౌడ్,లంబు శీనన్న,బండి అశోక్ గౌడ్,మడిపడి అంజనేయులు,కోమల కుమార్,ధోని,జువ్వగాని శ్రీకాంత్ గౌడ్,పల్లె శంకర్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్,ఎర్రగుంట స్వామి,నాగయపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పలుచోట్ల జెండాలు ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము...

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.02.**
ప్రధాని మోడీ పర్యటనకు గుడివాడ నుంచి పదివేల మంది పాల్గొంటున్నాం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాముని పలుచోట్ల జెండాలు ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాము....ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో.... ప్రధాని మోడీ పర్యటనకు భారీగా తరలిన కూటమి శ్రేణులు, ప్రజలు ప్రజలతో కలిసి బస్సులోనే.... ప్రధాని సభాస్థలకి బయలుదేరిన ఎమ్మెల్యే రాము పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే రాము...అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించనున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు గుడివాడ నియోజకవర్గం నుండి పదివేల మంది కూటమి శ్రేణులు... ప్రజలు పాల్గొంటున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియచేశారు. నియోజకవర్గంలోని పలు



ప్రాంతాల్లో బస్సుల ర్యాలీలను కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ప్రధాని మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభం కావడం శుభసూచకమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు.ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం రావడం సంతోషకరమన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. సభలో పాల్గొని ప్రజలందరూ సురక్షితంగా ఇంటికి చేరేలా అన్ని ఏర్పాట్లు చేశామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలియచేశారు.అనంతరం ప్రజలు కూటమి నాయకులతో కలిసి బస్సులోనే ప్రధాని మోడీ బహిరంగ సభకు ఎమ్మెల్యే రాము బయలుదేరి వెళ్లారు. మార్గమధ్యలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే రాము బస్సులోనే భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి,చేకూరు జగన్మోహన్రావు, కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి నుండి అమరావతి తరలివెళ్లిన టిడిపి నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, మే 2, కారంపూడి**
ఏపీ రాష్ట్ర రాజధాని అమరావతి కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం లోని పలువురు టీడీపీ,జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం కారంపూడి పట్టణ టిడిపి అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

## ప్రధానమంత్రి కి స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 2.**
వెలగపూడి హెలీప్యాడ్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

## అమరావతి తరలివెళ్లిన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు



**జనసముద్రంన్యూస్, మే 2 , వెల్దుర్తి మండలం**
అమరావతి లో శుక్రవారం జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజధాని పునః ప్రారంభ కార్యక్రమానికి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ , జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రాయంకుల కృష్ణ , నలబోతుల రవి ఆధ్వర్యంలో తరలి వెళ్ళడం జరిగింది.

## రాజధాని అమరావతికి తరలి వెళ్ళిన తెలుగు తమ్ముళ్లు



**జనసముద్రం న్యూస్, మాచర్ల మే 2**
రాజధాని అమరావతి ప్రాంతంలో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు పల్నాడు జిల్లా మాచర్ల నుంచి అధిక సంఖ్యలో తెలుగు తమ్ముళ్ల తరలి వెళ్లడం జరిగింది.

## కిశోరి బాలికలు బాల్య వివాహాల పై అవగాహన కలిగి ఉండాలి: సూపర్వైజర్ దుర్గా

**జన సముద్రం న్యూస్ మాచర్ల, మే2:**
బాల్యం నుండి యుక్త వయస్సు ప్రారంభ దశలో ఉన్న కిశోరి బాలికలు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని అంగన్వాడి సూపర్వైజర్ వి. దుర్గా అన్నారు.శుక్రవారం అంగనవాడి సెంటర్లలో కిశోరి బాలికలకు వేసవి కాల శిక్షణ తరగతులు ఐసిడిఎస్ మాచర్ల ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న మాచర్ల పట్టణంలోని 7,8,9 వార్డు అంగన్వాడి సెంటర్లలో కిషోరి వికాసం కార్యక్రమం సూపర్వైజర్ వి. దుర్గ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కిశోరి బాలికలతో పరిచయ కార్యక్రమం,వారి లక్ష్యాలను తెలుసుకోవడం తదుపరి ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించుటకు కారణాలు,ఈ కార్యక్రమం



నిర్వహించుట వలన కలిగే లాభాలు తెలియపరచి బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం,ఆశా వర్కర్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదైనా నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందించండి మహాప్రభో : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము

**జనసముద్రంన్యూస్, మే 2, నర్సరావుపేట**
పల్నాడు జిల్లా నర్సరావుపేట సిపిఐ కార్యాలయంలో శుక్రవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూగత ప్రభుత్వం కుడి కాలువ పూడికలు తీయించకపోవడం. చెట్లను పీకించకుండా సెటర్లు పగిలిపోయిన చోట పెట్టకపోవడంతో చివరి భూములకు నీళ్లు రాక పొలాలు ఎండిపోయిన పరిస్థితులు ఎన్నోసార్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల పక్షాన అర్జీలు ఇచ్చినప్పటికీ లాభం లేకుండా పోయింది. బాగా వర్షాలు పడ్డప్పుడు రైతులకు అందాల్సిన నీళ్లు సముద్రం పాలైన పరిస్థితులు ఎన్నో ఉన్నాయి. ఈ ఏడాదైనా కాలువలు రిపేరు చేయించి



చివరి భూములకు నీరు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతుల పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయటం జరుగుతుంది. ఈ సమావేశంలో ఏఐటియూసి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ,గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కిశోర వికాసం.వేసవి శిక్షణా కార్యక్రమం.

**పుల్లల చెరువు,మే 2. జన సముద్రం న్యూస్:-**
రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కిశోర వికాసం.వేసవి శిక్షణా కార్యక్రమం ను పుల్లల చెరువు సచివాలయం 1 లో శుక్రవారం ఐసిడిఎస్ పుల్లల చెరువు సెక్టార్ సూపరవైజర్ శివలక్ష్మి ప్రారంభించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ శివలక్ష్మి మాట్లాడుతూ,ప్రతి గ్రామస్థాయిలో ఎమ్మెస్కె కన్వీనర్,అంగన్వాడీ,ఆశా,వివోఏ, ఏఎన్ ఎం, ఎం ఎల్హెచ్పి సభ్యులతో కూడిన కమిటీ ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బడిలో చదువుతున్న,చదువు మానేసిన 11 నుంచి 18 సంవత్సరాల బాల బాలికలకు లైంగికవిద్య గురించి,బాలల హక్కులు రక్షణ చట్టం పివోసీఎస్వో గురించి ఉన్నతవిద్య నైపుణ్యాలు,కెరీర్ మార్గదర్శకత్వం,కౌమార బాలికల నాయకత్వం, సాధికారత, ఆర్థిక అంశాల నిర్వహణ, పొదుపు, శారీరక వ్యాయామం,క్రీడలు,ఆటల ప్రాముఖ్యత,బాల్య



వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు వాటి నివారణ,లింగ వివక్షత పట్ల అవగాహనకల్పించుట ద్వారా వారి నైపుణ్యాలు మెరుగుపరచడం,బాల్య వివాహాలను నిర్మూలించుట లక్ష్యంగా మే 2 నుండి జూన్ 10 వ తేదీ వరకు,వారంలో ప్రతి మంగళవారం,ప్రతి శుక్రవారం అనగా 12 వారాలు ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఇందిరాప్రసాద్,డాక్టర్ లక్ష్మీ నరసింహస్వామి,సిసి డేవిడ్, అంగన్వాడీ కార్యకర్తలు,ఏ ఎన్. ఎంలు,ఆశాలు వివోఏ లు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల బీభత్సం..!! నేలరాలినమామిడికాయలు..!!

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మే 2 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రాయచోటి వీరబల్లి మండలంలో ప్రతి ఏటా అతివృష్టి అనావృష్టి వల్ల మామిడి రైతులు నష్టపోతునే వస్తున్నారు.. ఈ ఏడాది కూడా ఆలస్యంగా పూత రావడం అరకొరగా కాయలు రావడం ఆనవాయితీగా మారింది. ప్రస్తుతం గురువారం రాత్రి వీచిన ఈదురుగాళ్లకు అరకొరగా కాసిన మామిడికాయలు నేల రాలిపోయాయి.. దీంతో మామిడి రైతులు వ్యాపారస్తులు దిగులు చెందుతున్నారు. పెట్టిన ఖర్చులు కూడా రావని ఆందోళన చెందుతున్నారు.. ఎన్నో ఆశలతో ఈ ఏడదైనా కొంచెం లాభాలు వస్తాయన్న ఆశలు, చివరికి నష్టాలు వచ్చేలా ఉన్నాయని రైతులు వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారు.. మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించాలిశ్రీధర్ రెడ్డి మండల టిడిపి సీనియర్ నాయకులు ప్రతి ఏటా నష్టపోతున్న మామిడి రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రభుత్వం నుంచి అందేలా చూడాలని మండల టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి



పేర్కొన్నారు, గత పది సంవత్సరాలుగా ప్రతి ఏటా మామిడి రైతులు నష్టపోతూనే ఉన్నారు అటు అతివృష్టి ఇటు అనావృష్టితో ఏదో కారణం చేత మామిడి రైతులు నష్టపోతున్నారు.. దళారి వ్యవస్థ అధికమైంది.. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుల నుంచి మామిడి కాయలు కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది, ప్రస్తుతం గురువారం రాత్రి ఈదురు గాలులకు నష్టపోయిన రైతులను గుర్తించి వెంటనే వారికి తగిన నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు..

## నరేంద్ర మోడీ సభకు అమరావతి తరలివెళ్లిన డ్వాక్రా మహిళలు




**జనసముద్రంన్యూస్, మే 2, వెల్దుర్తి మండలం**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో శుక్రవారం జరిగే పునః శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు, యర్రబాలెం గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు ఎన్డీయే ప్రభుత్వం కేటాయించిన ఆర్టీసీ బస్సులో తరలి వెళ్ళడం జరిగింది.

## డాక్టర్ కోడెల శివప్రసాద్ విగ్రహావిష్కరణ లో పాల్గొన్న మంత్రి రవి ఎంపీ లావు , ప్రభుత్వ చీఫ్ విప్ జీవి .



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 2.**
నరసరావుపేట పట్టణంలోని లింగంగుంట్ల రోడ్డులో గల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి సభాపతి, స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ కోడెల శివరాం గారు పాల్గొని స్వర్గీయ కోడెల శివప్రసాద్ కి నివాళులర్పించారు. జీవి మాట్లాడుతూ డాక్టర్ కోడెల శివప్రసాద్ రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఒక గొప్ప నాయకుడని, ప్రజల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు అరవింద్ బాబు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన రహదారిని నల్లరేగడి మట్టితో నింపేసిన కాంట్రాక్టర్లు.



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 2.**
ఉమ్మడి గుంటూరు జిల్లా సత్తెనపల్లి - అచ్చంపేట-వేల్పూరు గ్రామం వద్ద ప్రధాన రహదారిపై నల్లమట్టి పేరుకుపోవడంతో వాహనదారులు త్రీవ్ర ప్రమాదానికి గురవుతున్నారు.శుక్రవారం వాహనదారులు తెలిపిన మేరకు ప్రధానంగా నల్లమట్టి పేరుకుపోవడానికి కారణం చుట్టుపక్కల చెరువులో ఉన్న నల్ల మట్టిని టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారు. ఈ క్రమంలో నల్లమట్టి పెళ్ళలు రోడ్డుపై కుప్పలు కుప్పలుగా పడడంతో రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్డు మొత్తం బురదమయం అయింది. వాహనదారులు పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరైతే జారిపడి ప్రమాదాల గురవుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి నల్లమట్టి కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ ఘటనలో గుంటూరు నగరానికి చెందిన అరుణ్ కుమార్, అంజి లు వారు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు.

## మాచర్ల లో రుచికి, శుచికి కేరాఫ్ అడ్రస్ "వాసంతి టిఫిన్స్ & మిల్లెట్స్"





**జనసముద్రంన్యూస్, మే 2, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో నాయుడి గారి బిల్డింగ్ ఎదురుగా నూతనంగా ప్రారంభించిన వాసంతి టిఫిన్ మిల్లెట్ సెంటర్ కి ఒకసారి వచ్చి ఐటమ్స్ రుచులను ఆస్వాదించండి, మీకే తెలుస్తుంది అని సెంటర్ నిర్వాహకులు కంభంపాటి అనిల్ కుమార్ అన్నారు. నూతన ప్రారంభోత్సవం సందర్భంగా కష్టమర్లకు ది.2.5.2025 అనగా శుక్రవారం కూడా ఉచితంగా టిఫిన్స్ అందిస్తూ తన దాన గుణాన్ని చాటుకున్న ఏకైక వ్యక్తి కంభంపాటి అనిల్ కుమార్. శుక్రవారం మాచర్ల నియోజకవర్గ ఏపియూడబ్ల్యూజే అధ్యక్షులు కొత్తమాసు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో పాత్రికేయులు వాసంతి టిఫిన్స్ %ం% మిల్లెట్స్ కి వెళ్లి టిఫిన్ చేసి రుచుల పట్ల సంతృప్తి వ్యక్తం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టిఫిన్ చేసి వెళ్ళే ప్రతి ఒక్కరూ అనిల్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

# అకాల వర్షం... వల్ల నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలి

**లక్కిరెడ్డిపల్లె జన సముద్రం న్యూస్ మే 2**
అకాల వర్షంతో మామిడి రైతు కు అపార నష్టాన్ని మిగిల్చాయి. అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు శుక్రవారం లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల గ్రామ పరిధిలోని మార్లవాండ్లపల్లి చెందిన రవికుమార్ రెడ్డి మామిడి తోటను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్న సాయంకాలం తో ఉరుములు, మెరుపులు తో కురిసిన భారీ వర్షానికి ఈదురు గాలులు బీభత్సం తోడవడంతో మండలంలోని మద్ది రేవుల,



కస్తూరి రాజు గారి పల్లె, దప్పేపల్లె , లక్కిరెడ్డిపల్లె, కాకులవరం ,తదితర గ్రామాల పరిధిలోని మామిడి రైతుల తోటలో కాయలు పూర్తిగా నేల రాలిపోయాయి. పెనుగాలుల బీభత్సానికి మండలంలోని మామిడి రైతు పంట చేతికందే సమయంలో కుదేలైపోయాడు. పక్వానికి వచ్చిన మామిడి పంట కాస్త నేల రాలిపోగా మామిడి రైతులు గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్లో నేలరాలిన మామిడికాయలకు ధరలు లేకపోవడంతో రైతన్నకు గోరుచుట్టు పై రోకటి పోటు అన్న చందంగా మారింది. ప్రతి సంవత్సరం మామిడి పంట పక్వానికి వచ్చే సమయంలో ఈదురు గాలులకు మామిడికాయలు రాలిపోతూనే ఉన్నాయని అధికారులు స్పందించి నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోరుతున్నారు

## విద్యార్థి సంఘం మండల నాయకుల సమావేశం



- **పీ డీ ఎస్ యూ నూతన మండల కమిటీ ఎన్నిక**

**చిలమత్తూరు(జన సముద్రం న్యూస్) మే02 :-**
చిలమత్తూరు మండలంలో పీడీ ఎస్ యూ విద్యార్థి సంఘం మండల నాయకుల సమావేశం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమం పి డి ఎ యూ జిల్లా కమిటీ సభ్యుడు సాయిరాం అధ్యక్షతన చిలమత్తూరు మండలం కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్ హాజరు కావడం జరిగింది.ఈ సమావేశంలో నూతన మండల కమిటీని 15 మందితో ఏర్పాటు చేయడం జరిగింది.మండల అధ్యక్ష కార్యదర్శులుగా అవినాష్ జగదీష్ మండల ఉపాధ్యక్షులుగా మంజోజ్ షాహీద్ బాబా మండల సహాయ కార్యదర్శులుగా హేమంత్ నవీన్ 9 మందితో కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి మండల వ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి,జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కుమార్,జిల్లా కమిటీ సభ్యులు సాయిరాం పాల్గొన్నారు.

## రక్తదానం చెయ్యడం ప్రతి ఒక్కరి బాధ్యత:-డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

- **అత్యవసర పరిస్థితి లో గర్భిణీ స్త్రీకి రక్తదానం**

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 2**
గురువారం రాత్రి అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రక్కన కలకడ బాటవారి పల్లె కు చెందిన సునీత అనే గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రి నందు అత్యవసర సమయం లో (Oం) రక్తం అత్యవసరమని పేషెంట్ వారు హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ని సంప్రదించగా షైక్ మామా అనే యువకుడు చేత శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు(Oం) రక్తదానం చేయించడం జరిగింది ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ మాట్లాడుతు రోగ నివారణ గమ్యంగా పెట్టుకుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్తదానం అంటారు అన్ని దానాల్లోకెల్లా మిన్న రక్తదానం ఎందుకంటే... ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి రక్తం ఇచ్చి ప్రాణం కాపాడడం అంటే అంతకన్నా పరోపకారం ఏముంటుంది.అన్నదానం విద్యాదానం చెయ్యాలన్నా ప్రాణమున్నంతవరకే మనిషికి చేస్తాం అలాంటి ప్రాణాలను నిలబెట్టే మహోత్తర దానం రక్తదానం. రక్తదానం సేవ మాత్రమే కాదు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలి సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుందని తెలియజేశారు. ఎవరికైనా అత్యవసర సమయంలో



రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి, ప్రాణాపాయ స్థితిలో రక్తదానం చేస్తే ఆపదలో ఉన్నవారిని కాపాడుకోవచ్చు కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం కనీస మనిషి ధర్మం ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్ , తదితరులు పాల్గొన్నారు.

## నరసింహ స్వామిని దర్శించుకున్న పారిశ్రామికవేత్త గుండయ్య..!!

- **10 కిలోల వెండి వితరణకు హామీ..!!**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మే 2 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని భువనగిరి లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రానికి ప్రముఖ పారిశ్రామికవేత్త గల్లా గుండయ్య కుటుంబ సమేతంగా శుక్రవారం శ్రీశ్రీ భువనగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి అత్యంత మహిమాన్విత భగవంతుడని, అలాంటి అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రమును దర్శించుకోవడం తన భాగ్యమని అన్నారు. స్వామివారి గర్భాలయానికి వెండి తాపడం కోసం రూ 10 లక్షలు విలువ చేసే పది కిలోల వెండిని వితరణ చేసి స్వామివారి కృపకు పాత్రుడవుతానని ఆలయ ధర్మకర్తలకు హామీ ఇచ్చారు. ధర్మకర్తలు



మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు గల్లా వారి కుటుంబానికి సదా ఉండాలని ఆకాంక్షించారు. గుండయ్యను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోదుగుల కళావతమ్మ ఇంజనీరింగ్ కళాశాల అధినేత మోదుగుల పెంచలయ్య, మాజీ సర్పంచ్ ఎం.ఎల్ నారాయణ, ఆలయ ధర్మకర్తలు కే.ఎస్ నరసింహ, ఎం.ఎల్ నరసయ్య, పూల హరిప్రసాద్, కావేరి గారి వెంకటరమణ, నామాల రాజశేఖర్, కొమ్మూరు సుబ్బ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో హాలీవుడ్ సెట్టింగ్ హిట్టా ఫ్లాపా? . రామచంద్రారెడ్డి.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 2.**
అమరావతిలో హాలీవుడ్ సెట్టింగ్-ఈ సెట్టింగ్ హిట్టా,ఫ్లాపా? -అమరావతి,పోలవరం,విభజన హామీల,నిధుల విడుదల కోసం చంద్రబాబు బాగా కష్టపడుతున్నారు.సంతోషం. రాష్ట్రానికి పట్టిన అదృష్టం కాబోలు. పార్లమెంటులో బిజెపికి మెజారిటీ రాలేదు. వచ్చి ఉంటే అసలు మన రాష్ట్రం వైపు కూడా మోడీ చూసేవాడు కాదు. ఈ అవకాశాన్ని చంద్రబాబు సామ, దాన,భేద,దండోపాయల ద్వారా రాష్ట్రానికి నిధులను విడుదల చేయిస్తారని ఆశాభావం. ఎందుకంటే 2014లో బిజెపికి కేంద్రంలో మెజార్టీ రాబట్టే ఇలాంటి సభ అమరావతిలో పెట్టించి దారుణంగా మోసం చేశారు. అయోధ్య రాముడు దయవల్ల నరేంద్ర మోడీ మనసు మారుతుంది అని, రాష్ట్రానికి నిధుల వరద వస్తుందని, రాష్ట్ర ప్రజలు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. అలా కాని పక్షంలో 2029 లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం.రాష్ట్రానికి అమరావతి,పోలవరం,విభజన హామీల అమలు కోసం నిధుల వరద కాంగ్రెస్ పార్టీ ద్వారా పారుతుంది అని ఈరోజు మాచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇన్చార్జి డాక్టర్ రామచంద్ర రెడ్డి అన్నారు.మండలాల పార్టీ అధ్యక్షులు గాదె పుల్లారెడ్డి, వంగపాటి నాగరాజు, కొమ్ము కోటేశ్వరరావు, షేక్ బాబు, నాజర్ వలి పాల్గొన్నారు. రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ .

# ఏపీ సీసీ వైయస్ షర్మిల పై ఆంధ్ర భవనంలో బిజెపి ప్రభుత్వం దాడి చేయడం ఖండిస్తున్నాం

- **కదిరి పట్టణ అధ్యక్షుడు ఖుద భాకష్ అష్రఫ్**

**కదిరి,జన సముద్రం న్యూస్, మే 02:-**
ఏపీ సి సి వై ఎస్ షర్మిల కీ విజయవాడ ఆంధ్ర భవనంలో దాడి చేసిన బిజెపి గుండాలను వెంటనే శిక్షించాలని ఇది గుండాల పార్టీ అని వీళ్ళు నిరూపించారు.అమరావతి కి విచ్చేసిన నరేంద్ర మోడీ ని మేము ప్రశ్నిస్తున్నాం బిజెపి ప్రభుత్వం వచ్చినప్పుడు నుండి ఆంధ్రాకి ప్రత్యేక హెూదా ఇస్తానని ఇచ్చిన వాగ్దానాలు ఏమనాయి మీరు మాటలు వేరే విధంగా చేతలు వేరే విధంగా ఉంటాయని నిరూపించాయన్నారు.వెంటనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏపీ సీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ని మీ బిజెపి పార్టీ గుండాలతో ఆంధ్ర భవనం పంపించి దాడి చేయడం ఇది స్వభావం కాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు దీన్ని ఖండిస్తూ ప్రజలు అన్ని



గమనిస్తున్నారని వీటిని గుర్తించుకోవాలని బిజెపి ప్రభుత్వం ని వంచే కాలము దగ్గర పడింది రాబోయే కాలం లో కాంగ్రెస్ పార్టీ వస్తుందని గుర్తించుకోవాలని ఈ దాడి చేసిన వాళ్ల ని వెంటనే శిక్షించాలని వైల్డ్ బావ షేక్, శోకత్ అలీ ఖాన్,షేక్ ఇర్ఫాన్, నీలోఫర్,రవితేజ,కదిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కోరుకుంటూమన్నారు.

## ఛలో అమరావతి

**జనసముద్రంన్యూస్, మే 2, మాచర్ల**




అమరావతిలో శుక్రవారం జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజధాని పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి పల్నాడు జిల్లామాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు మరియు క్లస్టర్ ఇన్చార్జి లు, యూనిట్ ఇన్చార్జి లు, బూత్ ఇన్చార్జి లు తరలివెళ్లారు

## రాజధాని అమరావతికి తరలి వెళ్ళిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రం న్యూస్, మాచర్ల మే 2**
రాజధాని అమరావతి ప్రాంతంలో జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునః ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు పల్నాడు జిల్లా మాచర్ల నుంచి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లడం



## ఓనీ ఫంక్షన్ లో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, శ్రీమతి హరితమ్మ , మౌర్య రెడ్డి



**రాయచోటి, జన సముద్రం న్యూస్ మే 2:-**
రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుల డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి , మంత్రివర్యుల సతీమణి శ్రీమతి హరితమ్మ గ, టిడిపి నాయకులు మౌర్యా రెడ్డి శుక్రవారం రాయచోటి పట్టణంలోని అజయ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మంత్రివర్యుల వీరాభిమాని ఉమేష్ యాదవ్ కుమార్తె ఓని ఫంక్షన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమేష్ యాదవ్ ముఖ్య అతిథులకు పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పియం నరేంద్ర మోడీ కి స్వాగతం పలికిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నజీర్







**జనసముద్రంన్యూస్, మే 2**
ఏపీ రాజధాని అమరావతి సమీపంలోని వెలగపూడి హెలీప్యాడ్ వద్ద శుక్రవారం రాజధాని పునః ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్ పుష్పగుచ్చం అందించి అపూర్వ స్వాగతం పలికారు.

## అనంతపురం ఈడిగ పల్లెలో కిషోర్ వికాసం కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 2**
లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల సెక్టర్ అనంతపురం ఈడిపల్లి అంగన్వాడి సెంటర్ నందు శుక్రవారం కిషోర్ వికాసం అనే కార్యక్రమం సిడిపిఓ పద్మావతం ఆధ్వర్యంలో జరిగినది సిడిపిఓ మాట్లాడుతూ 11 నుంచి 18 సంవత్సరాల మధ్యలో ఉన్న బాలికలు కొందరు చదువు మానుకొని ఇంటి వద్ద ఉంటున్నారు అలాంటి పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలకు పంపించవలెను ఈ వయసు కలిగిన పిల్లలు దురాలవాట్లకు లోను అవుతూ ఉంటారని అలా జరగకుండా ఉండాలంటే పాఠశాలకు వెళ్లి పాఠశాలల్లో ఉపాధ్యాయుల వద్దవిద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ కూడా నేర్చుకోవాలని, పెద్దలను గౌరవించాలని తెలియజేశారు ప్రస్తుత కాలంలో పిల్లలు ముఖ్యంగ (సెల్ ఫోన్) చరవానికి అలవాటు పడిపోతున్నారని అలా కాకుండా క్రీడల పైన మక్కువ పెంచుకోవాలని తెలియజేశారు క్రీడల వలన మానసిక ఆనందంతోపాటు శారీరిక దారుఢ్యం కూడా పెంపొందించుకోవచ్చని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ సూపర్వైజర్స్ దాద్ బి, తులసమ్మ, అంగన్వాడి వర్కర్లు భాగ్యలక్ష్మి, శైలజ,సుజాత, వరలక్ష్మి, సరస్వతి, శ్రీదేవి, హరితఊరి ప్రజలు, పిల్లలు పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన సీనియర్ పాత్రికేయుడి జన్మదిన వేడుక

**జనసముద్రంన్యూస్, మే 2, మాచర్ల**



పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు(రేపటి కోసం తెలుగు దినపత్రిక) ఓరుగంటి చెన్నకేశవరావు జన్మదిన వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మాచర్ల పట్టణ తోటి పాత్రికేయులు పాల్గొని చెన్నకేశవరావు చే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దుశ్శాలువా తో సత్కరించారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం 03,05,2025

## దేశ చరిత్రలో చరిత్రలో నిలిచిపోయే ఏపి రాజధాని అమరావతి.

### ప్రధాని మోడీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి







పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 02:
దేశ చరిత్రలో ఏపీ రాజధాని అమరావతి ఒక మైలురాయిగా నిలిచిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు.అమరావతి రాజధాని హైకోర్టు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి శుక్రవారం విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కి అపూర్వ స్వాగతం పలుకుతూ భారీ ఎత్తున ఆంధ్రప్రదేశ్ ప్రజలు మోడీకి మద్దతు పలికి నీరాజనాలు పలికారు.దేశంలోని 29 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి గొప్ప రాజధానిగా చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. అమరావతి రాజధాని పనులు పున:ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అనంత,సత్యసాయి ఉమ్మడి జిల్లాల మంత్రులు పయ్యావులకేశవ్,సవితా,సత్య కుమార్ యాదవ్ తో పాటు హిందూపురం ఎంపీ లు పార్థసారథి,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతా, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,సింగనమల ఎమ్మెల్యే శ్రావణి,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్,అమరావతి రాజధాని లో 18 ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోడీ సభా ప్రాంగణంలో అనంతపురం,సత్యసాయి ఉమ్మడి జిల్లాల మంత్రులు ఎంపీలు,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు హాజరు.
అమరావతి లోని రాజధాని పున :ప్రారంభ పనుల శంఖుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోడి పర్యటనకు భారీగా తరలి వెళ్లిన పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



దామరచర్ల మండలం.మే 2.(జనసముద్రం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రజల వద్దకే పాలన అనే విధంగా బడుగు బలహీన వర్గాలకు చేయూతనిస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను త్వరితగతిన అందించిపేదలనుఆదుకోవడంచాలాసంతోషకరంగా ఉందని వీర్లపాలెం గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి అన్నారు.వీర్లపాలెం గ్రామ పంచాయతీకి చెందిన ఆంగోత్ అజయ్ కి మంజూరైన 52000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లిఫ్ట్ చైర్మన్ మామిడి వెంకన్న యాదవ్,తాజా రెండవ వార్డ్ మెంబర్ మల్లిరెడ్డి కోటిరెడ్డి,రామావత్ శ్రీను నాయక్, బద్దెల వెంకటరామయ్య,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మామిడి మల్లయ్య యాదవ్ తో కలిసి వారి స్వగృహానికి చేరుకొని చెక్కును అందజేశారు, అనంతరం మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి మాట్లాడుతూ
మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకి మరియు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అర్హులైన ప్రతి ఒక్కరికి శాసనసభ్యుల చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు త్వరితగతిన పేదలకు అందుతున్నాయని శాసనసభ్యుల ఆదేశాలతో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నేరుగా వారి ఇంటికే తీసుకువెళ్లి అందచేస్తున్నామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బత్యాల చంగల్రాయునికి రాజంపేట టిడిపి ఇన్చార్జిగా ప్రకటించాలి



ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ ,మే 2:
శుక్రవారం సాయంత్రం ఒంటిమిట్ట మండలం సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంటిమిట్టలో మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ షేక్ జిలాని భాష స్వగృహంలో సమావేశమయ్యారు ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం రాజంపేటలో గందరగోళ పరిస్థితి ఉందని అధికారం వచ్చి పది నెలలైనా కార్యకర్తలకు ఎటువంటి ఉపయోగం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు అధిష్టానం రాయచోటి నివాసి సుగువాసి బాలసుబ్రమణ్యం కి టికెట్ ఇవ్వడం జరిగినది కొంతమంది నాయకులు బాలసుబ్రమణ్యం గారిని ఓడించారని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు అప్పటినుండి రాజంపేట నియోజవర్గ టిడిపి కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు అప్పటి ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు ఐదు సంవత్సరాలు ఇంచార్జిగా ఉండి కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడికి టికెట్ ఇవ్వకుండా చేసి ఉన్నారు ఇప్పుడు రాజంపేటకు టిడిపి ఎమ్మెల్యే లేక పోవడం వల్ల అధికారులు పలకడం లేదని ఐదు సంవత్సరాలు కష్టపడిన కార్యకర్తలు నరకం చూస్తున్నారు అని అన్నారు త్వరలో పార్టీ కమిటీలు వేస్తుందని ఆరు మండలాల్లో కష్టపడిందెవరో తెలుసుకొని కమిటీలు వెయ్యవలనని అందరు నాయకులు అభిప్రాయపడ్డారు
లరాజంపేట టిడిపి ఇన్చార్జిసుగువాస బాలసుబ్రమణ్యం రాణిపక్షంలో ఐదు సంవత్సరాలు పల్లె పల్లె తిరిగి కష్టపడిన బిసిఆర్ ఇన్చార్జి ఇవ్వాలని నాయకులు అభిప్రాయపడ్డారు
ఈ సమావేశానికి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవ తరగతి ఫలితాల్లో సత్త చాటిన ఇండియా మిషన్ హై స్కూల్ విద్యార్థులు



యాదాద్రి భువనగిరి జిల్లా
(మే.02) జనసముద్రం న్యూస్
భువనగిరి పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలో మంచి ఉత్తమ ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ రేవ ఎస్ జూడ తెలిపారు.పాఠశాల టాపర్ గా గొర్ల వర్షశ్రీ 564/600, కుక్కదువ్వ వైష్ణవి 552/ 600 మర్రి మధుప్రియ 528/600 మార్కులు సాధించారు.27 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 6మంది విద్యార్థులు 500మార్కులకు పైగా,14మంది విద్యార్థులు 400పైగా,7మంది విద్యార్థులు 300పైగా ఉత్తిర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ రేవా ఎస్ జూడా.ఈ సందర్భంగా కరస్పాండెంట్ జూడా మాట్లాడుతూ పాఠశాల స్థాపించి 35 సంవత్సరాల నుండి అనేకమైన విద్యార్థులను ఉన్నత స్థాయి తీసుకెళ్లినటువంటి ఘనత మా పాఠశాలకు దక్కుతుందని తెలిపారు.మీ పిల్లల భవిష్యత్తు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడానికి పాఠశాల సిద్ధంగా ఉందని,అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న పట్టణంలో ఏకైక పాఠశాల ఇండియా మిషన్ హై స్కూల్ అని అన్నారు.కావున మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జార్జ్ జోసఫ్,అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయునికి టా ప్ర ఆధ్వర్యంలో ఘన సన్మానం



జనసముద్రం న్యూస్
కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 2
తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు హుజూరాబాద్ పట్టణం సైదాపూర్ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో ఇటీవల పదవి విరమణ పొందిన పెద్ద పేట రమేష్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రావుపల్లి ని ఘనంగా సన్మానించనైనది .కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా భావి భారత పౌరుల విద్యాభివృద్ధి కొరకు ఉపాధ్యాయునిగా ఉత్తమ సేవలందించిన రమేష్ ని ఈ సందర్భంగా అభినందించినారు.
పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ విశ్రాంతి తీసుకునిహాయిగాతమజీవితాన్నిగడపవలసినటువంటి తరుణంలో పెండింగ్ డీఏ ల కొరకు పిఆర్సి కొరకు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేయడము ప్రభుత్వం యొక్క పనితీరుకు నిదర్శనం అన్నారు. మార్చ్ 2024 నుండి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ అందరికి వెంటనే పెన్షనరీ బెనిఫిట్స్ మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని టా ప్ర డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోంగోని వెంకటయ్య .రావి కంటి రామకృష్ణయ్య ,హుజరాబాద్ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శనిగరం నరేందర్ ,చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి ,నాయకులు తాటిపాముల కనకయ్య, గూడూరి స్వామి రెడ్డి, తౌటం శ్రీహరి ,దొంత హరికిషన్, తిరునహరి సనత్ కుమార్ ,చొల్లేటి మల్లారెడ్డి, ముక్కెర మొగిలి ,గాజర్ల బుచ్చి రాజం ,గౌరీశెట్టి సాంబయ్య, గాజర్ల గంగయ్య ,తాళ్లపల్లి రామకృష్ణ ,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభానికి బయలుదేరిన బస్సులకు స్వాగతం పలికిన పెడన ఎమ్మెల్యే కాగిత




(జనసముద్రం న్యూస్ పెడన)మే 02:
దే శ ప్రధాని నరేంద్ర మోడీ గారి చేతుల మీదుగా జరిగే రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమానికిపెడన నియోజకవర్గం నుండి అమరావతికి బయలుదేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్ ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## కప్పల దొడ్డి గ్రామం నుంచి అమరావతి పునః ప్రారంభానికి బయలుదేరిన బస్సులు జెండా ఊపి ప్రారంభించిన కృష్ణాజిల్లా బిజెపి నాయకులు కొంరారి మురళీధర్ బాబు



(జనసముద్రం న్యూస్,పెడన,మే 2)
మా గ్రామం కప్పలదొడ్డి నుండి కార్యకర్తలను సమీకరించి వారికీ మజ్జిగ పాకెట్స్ అందించి వారిని అమరావతి పునరనిర్మాణం సభకు తరలించటం జరిగింది ఈ కార్యక్రమానికి నాతో కలిసి గూడూరు మండల అధ్యక్షులు కోళ్లపల్లి రజిని , టీడీపీ నాయకులు, జనసేన నాయకులు పాల్గొనటం జరిగింది.
అమరావతి పునరనిర్మాణ సభకు మన ప్రియతమ ప్రధాని కొన్ని వేల కొట్లా అభివృద్ధి పనులకు శంఖుస్థాపన కొరకు విచేయుచున్నారు సందర్భంగా పెడన నియోజకవర్గం లో గూడూరు, శారదాయపేట, ఆకులమన్నాడు కప్పలదొడ్డి పెడన పట్టణం, పడమట మరియు,బస్టాండ్ సెంటర్ లేనునుడి బయలుదేరు బస్ లకు జన సమీకరణ చేసి బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలసి జండా ఊపి బయలుదేరాటం జరిగింది... ఈ కార్య క్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు మురళీధ్రబాబు కొంరారి తో కలిసి పెడన బీజేపీ అధ్యక్షులు మామిడి గుప్తా , జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ప్రత్తిపాటి రమణ , గూడూరు మండల అధ్యక్షులు కోళ్లపల్లి రజిని కుమార్ , బీజేపీ స నాయకులు రాధాకృష్ణ పులి వెంకటేశ్వరరా మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు టీడీపీ నాయకులు జనసేన నాయకులు పాల్గొనటం జరిగింది.

## డిండిలో చోరీ



జనసముద్రం న్యూస్ మే 02 : డిండి :
నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రానికి చెందిన కాసుల వెంకటేష్ చారి (ఎలక్ట్రీషియన్) ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తన మేనమామ ఇంట్లో పెండ్లి ఉండి కుటుంబ సభ్యులతో కలిసి 30-04-2025 రోజున ఇంటికి తాళం వేసి వెళ్ళామని తెలిపారు.పెళ్లి ముగించుకొని తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా గేటు తాళం విరగొట్టి ఉందని,ఇది గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంటి తలుపు తాళం కూడా విరగొట్టి ఉందని అన్నారు.ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం తీసి అందులోని 3.5 తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు బాధితుడు తెలిపారు.
బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు డిండి పోలీసులు తెలిపారు.

## ఎస్సీ సెల్ అధ్యక్షులు గా అసాది గంగిశెట్టి నియామకం




ఓడి చెరువు,జనసముద్రం న్యూస్,మే 02 :
శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నల్లమడ మండలం దొన్ని కోట.గ్రామానికి చెందిన ఆసాది గంగిశెట్టి నీ నియమించడం పట్ల పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపిక చేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.నా మీద నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పుట్టపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ ఆదేశాలను తప్పకుండా అనుసరిస్తూ పార్టీ కోసం నిరంతరం కృషి చేసి వైయస్సార్సీపి పార్టీ గెలిపే ధ్యేయంగా రాబోవు కాలంలో పనిచేస్తానని ఆసాది గంగిశెట్టి పేర్కొన్నారు పుట్టపర్తి నియోజకవర్గం అయిన వైఎస్సార్సీపీ కార్యాలయంలో. భారీ సంఖ్యలో మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం గంగిశెట్టిని దుశ్యాలువ పూలమాలలు వేసి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాతంగి తిప్పన కౌన్సిలర్ కేశప్ప వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి. ఎస్టిడి. నరసింహులు బుక్కపట్నం నాగేష్.తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొగ నుండి మమ్మల్ని కాపాడేది ఎవరు..?

**- పరిశ్రమను వెంటనే తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు**
**- స్పందించని పెద్దపల్లి జిల్లా కలెక్టర్**





జనసముద్రం న్యూస్ : మే 2 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి మండలంలోని పెద్ద కల్వల గ్రామానికి చెందిన ఉప్పు సునీత తేదీ : 3 ఏప్రిల్ 2025 పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యక్షంగా కలెక్టర్ ను కలిసి తన ఇంటి పక్క ఏర్పాటు చేసిన తిను పదార్థాలు పరిశ్రమ కారణంగా ఇబ్బందులకు గురవుతున్నానని తెలిపారు. వివరాల్లోకి వెళితే పెద్దకల్వల గ్రామంలో కెనాల్ ప్రక్కన గల తన ఇంటి పక్కన కోట స్వరూప ఇంటిలో తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చిన పాపుడాల స్వామి , జయ అను భార్య భర్తలు కలిసి తిని పదార్థాలు తయారు చేసే పరిశ్రమ ఏర్పాటు చేయడం ఆ పరిశ్రమ నుండి వెలువడే పొగ కారణంగా అనారోగ్య సమస్యలు , ఊపిరితిత్తుల సమస్యలు చుట్టుపక్కల నివసించే ఇండ్లలోని వారికి వాసన వస్తుందని ఆ పరిశ్రమ పక్కన వారి ఇల్లు ఉండడం వలన చాలావరకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఉప్పు సునీత వారి భర్తతో కలిసి వచ్చి కలెక్టర్ కు తన ఆవేదనను తెలియజేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు చేసి 29 రోజులు గడిచిన ఫిర్యాదు పై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తమ బాధను కలెక్టర్ కు చెబితే పట్టించుకోలేదని పొగ ద్వారా మేము చావాలో బ్రతకాలో మాకు అర్థం కావడం లేదని బాధితులైన ఉప్పు సునీత ఉప్పు రాజేశం తమ గోడును వెళ్ళబుచ్చారు. అట్టి చిన్న పరిశ్రమకు గ్రామపంచాయతీ నుండి ఎలాంటి వ్యాపార ట్రేడ్ లైసెన్స్ లేదని పెద్దకల్వల గ్రామపంచాయతీ కార్యదర్శి కి వారి సమస్యను చెబితే పంచాయతీ కార్యదర్శి నిశాంత్ పట్టించుకోవడం లేదని పంచాయతీ శాఖ మండల , జిల్లా అధికారులు ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోవడంలేదని ఈ పొగ కారణంగా చివరికి అన్ని రకాలుగా ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చివరికి ఉప్పు సునీత ఉప్పు రాజేశం వారి కుటుంబ సభ్యులందరూ ఆరోగ్య సమస్యలతో హాస్పటల్ చుట్టూ తిరగాల్సి వస్తుందని ఈ పొగ కారణంగా చివరికి చావే శరణ్యమని వారు తెలిపారు.

# తాళ్ల కుంట శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన చైర్మన్ గా చింతపంటి సత్తయ్య యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(మే.02) జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపాలిటీలోని వెంకటాపురం గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర్ స్వామి దేవస్థానానికి నూతన కమిటీని ఎన్నుకోబడిన తరుణంలో చైర్మన్ గా చింతపంటి సత్తయ్య యాదవ్ మరియు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాకు అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్,ఘట్కేసర్ మండల్అధ్యక్షులు కర్రె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు ను ప్రోత్సహించాలి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మే. 2

మహబూబాబాద్, జిల్లా ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి కార్యాలయం లో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న క్షేత్రస్థాయి అధికారుల తో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా లో ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు.

రైతుల ను ఆయిల్ పామ్ , పండ్ల తోటలు, కూరగాయలు, మల్బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు కు సమాయత్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ఆయిల్ పామ్,మిరప, పండ్లు, కూరగాయలు తదితర కరపత్రాలను క్షేత్రస్థాయి అధికారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖఅధికారులు,ఆయిల్ఫెడ్ ,బిందు సేద్య అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షుడి ఎన్నిక




Bharatiya Janata Party -Telangana

District : Mancherial

Mandal Presidents of the Mancherial District have been appointed by District President Sri Venkateshwar Goud , they are mentioned below

| # | Assembly No. & Assembly Name | | # | Mandal/Division | President Name |
|---|---|---|---|---|---|
| 1 | 4 | Mancherial | 1 | Dandepalle | Bandela Ravi Goud |
| 2 | 2 | Chennur | 2 | Jaipur | Duta Raj Kumar |
| | | | 3 | Kotapalle | Peddinti Swapna |
| | | | 4 | Chennur Town | Thumma Sripal |

Date: 01-05-2025

(District President)
Venkateshwar Goud

జనసముద్రం న్యూస్, జైపూర్ మే 2:

భారతీయ జనతా పార్టీ జైపూర్ మండల అధ్యక్షునిగా ప్రస్తుత అధ్యక్షుడు నర్వ మాజీ సర్పంచ్ దూట రాజ్ కుమార్ ను ను నియమిస్తూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ శుక్రవారం రోజున ప్రకటించారు, జైపూర్ అధ్యక్షునిగా ఎన్నికైన దూట రాజ్ కుమార్ మాట్లాడుతూ జైపూర్ మండలంలో గ్రామాల వారిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రతిపక్షంగా సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థాయి పదవులకు పోటీ చేయనున్నట్లు తెలిపారు

# సివిల్ జడ్జి బత్తుల మానసకి ఘన సత్కారం




జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా రిపోర్టర్ మే 2

హుజురాబాద్ పట్టణానికి చెందిన పద్మశాలి ముద్దుబిడ్డ శ్రీ బత్తుల మనోజ్ -ఉమాదేవిల దత్తత కుమార్తె అయినటువంటి బత్తుల "మానస" సివిల్ జడ్జిగా నియమితులైన సందర్భంగా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి మెమొంటో బహుకరించి ఘనంగా సన్మానించినారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ ,రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి చిలుక మారి శ్రీనివాస్ ,బీసీ నాయకులు ఇప్ప కాయల సాగర్, కూరపాటి రామచంద్రం, సంగెం శ్రీనివాస్, వడ్డేపల్లి యాదగిరి , వెంకట్, వేముల శ్రీహరి , ఇప్పలపల్లి నరేష్, అత్యధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం





జనసముద్రం న్యూస్, భీమారం మే 2:

గాలి వాన బీభత్సానికి భీమారం మండలంలో అపార న ష్టం వాటిల్లింది, గురువారం రోజున రాత్రి సమయంలో ఈదురు గాలులు, రాళ్ల వర్షంతో పడడంతో గ్రామాల్లో ఇండ్లపై రేకులు గాలికి లేచిపోయాయి, చెట్లు రోడ్లపై విద్యుత్ స్తంభాలపై పడటంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది, మామిడి కాయలు పూర్తిగా నేల రాలడంతో మామిడి రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్నిఅంచనావేసిఆదుకోవాలని ప్రజలు కోరుచున్నారు

# బుద్ధుడు విగ్రహం వద్ద సందడి చేసిన టీడీపీ బృందంల



జనసముద్రం న్యూస్, మే 2 :

రాజధాని అమరావతి పునః ప్రారంభ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం నుంచి తరలి వెళ్ళిన టిడిపి బృందం అమరావతి లోని గౌతమ బుద్ధుడి విగ్రహం వద్ద సందడి చేయడం జరిగింది.

# అండర్ పాస్ పనులకు ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం

- ఘట్కేసర్ పరిసర ప్రాంతాల ప్రజల తరపున కృతజ్ఞతాభివందనాలు
- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(మే.02)జనసముద్రం న్యూస్

శుక్రవారం ఘట్కేసర్ లో మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే శాఖ పరిధిలోని ఘట్కేసర్జంక్షన్,ఎన్టీపీసీ అండర్ పాస్,అంకుశాపూర్ అండర్ పాస్,మైసమ్మ గుట్ట అండర్ పాస్ లకు సంబంధించిన అంశంపై 102 కోట్ల రూపాయల పనులకు ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం.

ఇందుకు సహకరించిన కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి,ఇట్టి పనుల కొరకు అన్ని రకాలుగా సహకరించిన రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ ప్రాంత ప్రజాప్రతినిధి హోదాలో నిరంతరం మంత్రుల దృష్టికి,అధికారాలకు మరియు పార్లమెంటు లో ఇట్టి విషయంపై తన వాణిని వినిపించిన మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ మా ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోబోతున్నారన్నారు.


శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదారాబాద్ మరియు వరంగల్ నగరాల మధ్య నిత్యం వేలాది వాహనాల రాకపోకల జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాంతాల్లో పదుల సంఖ్యలో ఉన్న ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకునే వేలాది విద్యార్థుల రాకపోకలు, ఇంతటి రద్దీ ప్రాంతాల్లో ఆయా కూడళ్లలో నిత్యం ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలకు ఈ అభివృద్ధి పనులు ప్రమాదాలను నివారించే గొప్ప మార్పుకు నాంది అని,ఈ యొక్క అండర్ పాస్ లు,జంక్షన్ల అభివృద్ధివల్లహైవే పైన ప్రయాణించే ప్రయాణికులకు ట్రాఫిక్ తిప్పలు,ఈ ప్రాంతాల ప్రజలకు అభివృద్ధి వైపుకు దూసుకుపోయే అవకాశం ఉందన్నారు. తన ఈ ప్రయత్నంలో తనకు అండగా నిలిచిన స్థానిక అధికారులు,బిజెపి పార్టీ శ్రేణులకు కూడా తన యొక్క కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దాసరి బాల నర్సింహ్మా యాదవ్,కట్ట మధుసూదన్ రెడ్డి,చెలక శ్రీధర్,అనిల్ గౌడ్,జి.పవన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా ధాన్యం కొనుగోలు. మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) మోతిలాల్,

జన సముద్రం న్యూస్ జైపూర్ మే 2:

మంచిర్యాల జిల్లాలో నేటికీ 332 వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 154 కేంద్రాల ద్వారా 33,740.120 టన్నుల ధాన్యం (3818) రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 13.43 కోట్ల రూపాయలు చెల్లింపులు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్( రెవెన్యూ) మోతిలాల్ తెలిపారు. ప్రతి రోజూ 4000 – 6000 టన్నుల ధాన్యం ఖాం టా చేసి (155) లారీల ద్వారా (1600– 3000) టన్నుల ధాన్యం (26) కరీంనగర్ మిల్లులు, (16) మంచిర్యాల మిల్లులకు ధాన్యం తరలించి రైతులు పండించిన ధాన్యం నష్టం పోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియ చేయడం జరిగింది. ప్రతి రోజు 3 నుంచి 5 కోట్ల రూపాయలు రైతులకు చెందిన బ్యాంక్ ఖాతాలో జమ చేయించడం జరిగిందని గమనించాలి. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలు వద్దకు నాణ్యత ప్రమాణాలు ప్రకారం తీసుకుని రావాలని, అకాల వర్షాలు కురస్తే కేంద్రాల్లో అందుబాటులో ఉన్న టార్పాలిన్ వాడుకోవాలనీ ధాన్యం కొలతలు పరిక్షించి గ్రేడ్ ఏ, కామన్ నిర్ణయంచకోవాలి, ఆవిధంగా మంచి ఫలితాలు పొందడానికి అవకాశం తెలిపారు.

# జిల్లాలో మత్స్యకారులు, మత్స్య కార్మికులు సమస్యలు పరిష్కరించాలని వినతి - రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మికుల సంగం ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ



కరీంనగర్(జనసముద్రం న్యూస్)మే 2::

కరీంనగర్ జిల్లాలోమత్స్యకారులు, మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు జిల్లా మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా కమిటీ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి లెల్లల బాలకృష్ణ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్ గారికి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మత్స్య కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో మత్స్య వృత్తిపై ఆధారపడి 60 వేల మత్స్య కార్మికుల కుటుంబాలు, ఉపాధి పొందుతున్నాయని, 70 మత్స్య సొసైటీ లలో లోయర్ మానేరు డ్యాం, నారాయణపూర్ రిజర్వాయర్ గంగాధర మండలం, 250 చెరువులలో మత్స్య సంపద ఉత్పత్తి వనరులు ఉన్నాయి. గత 11 సంవత్సరాల నుండి తెలంగాణ ఆవిర్భావం తర్వాత భూముల, ధరలు విపరీతంగా పెరగడం వలన, రియల్ ఎస్టేట్ మాఫియా రాజకీయ దళారుల అండదండలతో, పెద్ద ఎత్తున చెరువులు, కుంటలు, జల వనరులను కబ్జా చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వందలాది కుంటలు మాయమైపోతున్నాయన్నారు.

ఇప్పటివరకుమత్స్య సొసైటీలకు, ఉచితంగా ఇస్తున్న చేపపిల్లలపంపిణీలో 80% అవినీతి జరిగిందన్నారు. మత్స్య సహకార సంఘాలు, గంగాపుత్ర ముదిరాజ్ సంఘాలన్నీ ఉచిత చేప పిల్లలకు బదులు సొసైటీ ఖాతాలో, నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు.

కరీంనగర్ పట్టణంలోని డీర్ పార్క్ ప్రక్కన, గల చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం కబ్జాకు గురవుతుందని ఆరోపించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, జల వనరులను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి, కబ్జాలు, కాలుష్యం నుండి కాపాడాలని, ఫెన్సింగ్ వేయించాలని,ఉపాధిద్వారా పూడికతీతలు చేపట్టాలి. 2025%-%26 సంవత్సరమునకు మత్స్య సొసైటీలకు ఉచితంగా, చేప పిల్లల పంపిణీకి బదులు ప్రతి మత్స్య సొసైటీకి సరిపడా చేప పిల్లల కొనుగోలు కోసం సొసైటీ ఖాతాలో నగదు జమ చేయాలి. కరీంనగర్ లోని జింకల పార్క్ ప్రక్కనగల చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడాలని, తగిన బడ్జెట్ కేటాయించి, సిబ్బందిని కేటాయించి జిల్లాలోని మత్స్య సొసైటీ అన్నింటికీ సరిపడా చేప పిల్లల ఉత్పత్తిని పెంచాలి, ప్రతి మత్స్య సొసైటీ, మహిళా సొసైటీ, మార్కెటింగ్ సొసైటీ ఆర్థిక అభివృద్ధి కోసం ప్రతి సొసైటీకి, 10 లక్షల ఆర్థిక సాయం అందించాలి, రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్స్గ్రేషియాలను వెంటనే చెల్లించి, బాధిత కుటుంబాలను ఆదుకోవాలి, సహజంగా మరణించిన, గుండె జబ్బు, ఇతర అనారోగ్యాల కారణాలతో, మరణించిన కుటుంబాలకు ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేషియా 10లక్షల ఆర్థిక సహకారాన్ని అందించాలి. కరీంనగర్ లో 50 కోట్ల రూపాయలు,5 ఐదేకరాల స్థలాన్ని కేటాయించాలి, అధునాతన, హోల్ సేల్ చేపల మార్కెట్ ను నిర్మించాలి, జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో ఒక ఎకరం స్థలం కేటాయించి శాశ్వత చేపల మార్కెట్ నిర్మించాలి. మత్స్య కార్మికులందరికీ కార్మిక చట్టాలు వర్తింపచేయాలి, ఈఎస్ఐ, పీఎఫ్ ప్రతినెల కేటాయించాలి, 50సంవత్సరాలకి 5000 రూపాయల వృద్ధాప్య పింఛను ఇవ్వాలని, జిల్లాలోని మత్స్యకారుల అభివృద్ధికి చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకారులు మత్స్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జూనగరి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు నూనె శేఖర్, పప్పు సదానందం, జిల్లా సహాయ కార్యదర్శి జూనగరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

